ప్రజాజ్యోతి

వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

శనివారం 12-07-2025 పేజీలు : 8



# సింగారపు రాజుకు దళిత రత్న అవార్డు బహూకరణ

- దళిత బహుజనుల సమస్యలపై నిరంతర పోరాటానికి దక్కిన అరుదైన గౌరవం
- రాష్ట్ర మంత్రి కొండ సురేఖ చేతుల మీదుగా దళిత రత్న అవార్డు అందుకున్న సింగారపు రాజు

**వరంగల్ సిటీ, జూలై 11 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతోత్సవాలలో భాగంగా ప్రకటించిన అవార్డులలో గ్రేటర్ వరంగల్ 44వ డివిజన్ సింగారం గ్రామానికి చెందిన సింగారపు రాజు (అంబేద్కర్ రాజు) కు దళిత రత్న అవార్డు ప్రకటించడం జరిగింది. ఈ అవార్డును నగరంలోని క్యాంపు కార్యాలయంలో దేవాదాయ శాఖ మంత్రి వర్యులు కొండ సురేఖ చేతుల మీదుగా సింగారపు రాజు అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ 2000 సం. నుండి నేటి వరకు ఎస్సీ,ఎస్టీ, బీసీ మరియు మైనారిటీల అనేక సమస్యలపై వారి హక్కుల కోసం పోరాటం చేస్తూ దళిత బహుజనులకు జరుగుతున్న అన్యాయాలను అరికట్టడానికి రాస్తారోకోలు, ధర్నాలు చేయడం జరిగింది. ప్రభుత్వం అందిస్తున్న ఎన్నో పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ వారికి అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. మిగతా 2లో...



## ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దుటకు సహకరించండి

- నగర మేయర్ గుండు సుధారాణి
- కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి వర్తక, వాణిజ్య వ్యాపారస్తులకు అవగాహన
- మానవ వ్యర్థాలు బహిరంగ ప్రదేశాల్లో డంపు చేస్తే కఠిన చర్యలు తప్పవు

**వరంగల్ సిటీ, జులై11 (ప్రజాజ్యోతి):** ప్లాస్టిక్ రహిత వరంగల్ మహానగరంగా తీర్చిదిద్దుటకు అందరి సహకారం అవసరమని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి పేర్కొన్నారు. శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్ లో ప్రజారోగ్య విభాగం, ఆస్కీ సంయుక్త ఆధ్వర్యంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్, సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ అంశాలపై (డీ స్లడ్జింగ్ ఆపరేటర్ లతో) నిర్వహించిన సమావేశంలో మేయర్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి పాల్గొని వర్తక వాణిజ్య వ్యాపారస్తులకు అవగాహన కల్పించారు. 2లో...



# కమలాపూర్ కాంగ్రెస్‌లో గందరగోళం

- ప్రణవ్ పై పగబట్టిన సొంత పార్టీ కార్యకర్తలు..?
- కొత్త,పాత కార్యకర్తల మధ్య కోల్డ్ వార్..!
- కొత్త కార్యకర్తలను సహించని పాత నేతలు..!
- ప్రణవ్ కు తలనొప్పిగా మారిన కమలాపూర్ రాజకీయం..!



8 లో..

**హన్మకొండ/కమలాపూర్ జూలై 11 ప్రజా జ్యోతి న్యూస్**

తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో ఒక నియోజకవర్గము అంటే ఎప్పుడు అగ్నిగోళంలో మండుతూనే ఉంటుంది. ఇక్కడి ప్రజలకు చైతన్యం ఎక్కువ.. రాజకీయం పట్ల అవగాహన ఎక్కువ..ఆ నియోజకవర్గమే హుజురాబాద్ నియోజకవర్గం అయితే ఈ నియోజకవర్గంపై కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం అధికారంలో ఉన్నప్పటికీ 40 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేయాలని యోచిస్తుంది కానీ దానికి వ్యతిరేకంగా ఇక్కడి ప్రజలు తీర్పునిస్తారు. 40 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ఇక్కడ గెలవకపోవడం,రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం అనివార్యమైంది.2023 సార్వత్రిక ఎన్నికల్లో ప్రస్తుత ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ కాంగ్రెస్ పార్టీ నుండి బరిలో నిలుస్తారని మొదట ప్రజలు అనుకున్న చివరి నిమిషంలో సింగపూర్ రాజేశ్వరరావు మనుమడు ఒడితల ప్రణవ్ బాబును కాంగ్రెస్ అధిష్టానం బరిలోకి దింపింది. అప్పటినుండి ఒడితల ప్రణవ్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ల మధ్య కోల్డ్ వార్ ఉందని కార్యకర్తలే బహిర్గతంగా చర్చించుకున్నారు.

## అబ్బాయిపాలెంలో వాడి వేడిగా సాగిన గ్రామసభ



**మరిపెడ,జులై11(ప్రజాజ్యోతి):**
మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం అబ్బాయి పాలెం గ్రామంలో శుక్రవారం వాడి వేడిగా సాగిన గ్రామసభ జరిగింది. అబ్బాయిపాలెం హైవే రోడ్డు పక్కన ఉన్న405,406, సర్వే నెంబర్లు గల 4 ఎకరాల భూమిని లేఔట్ పర్మిషన్ కు గ్రామసభ తిరస్కరణ చేసింది.శుక్రవారం అబ్బాయి పాలెం గ్రామపంచాయతీ పరిధిలో 405,406, సర్వే నెంబర్లు 9 ఎకరాల వ్యవసాయ భూమిపై,ఎంపీఓ సొమ్లా నాయక్ఆధ్వర్యంలో విచారణ చేశారు.ఇట్టి భూమిలో నాలుగు ఎకరాల భూమిని కొందరు వ్యక్తులు లేఔట్ పర్మిషన్ కు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్నారాని.దీనిపై గ్రామ కార్యదర్శి బహిరంగ ప్రకటన చేసి గ్రామసభ నిర్వహించారు.దీనిపైన అభ్యంతరాలు ఉంటే గ్రామ సభలో వ్యక్తపరచాలని కార్యదర్శి నోటీసు ద్వారా గ్రామ ప్రజలకుతెలియజేయగా..గ్రామసభ హాజరైన ప్రజలు అధికారుల ముందు అభ్యంతరం తెలిపారు.అట్టి భూమి వారికి ఎలా వచ్చిందో ఆధారాలు లేకుండా లేఔట్ పర్మిషన్ కోరితే మీరు ఎలా ఇస్తారని అధికారులను గ్రామ ప్రజలు నిలదీశారు.గ్రామ ప్రజలతో సంబంధం లేకుండానే అధికారులను ఒత్తిడి చేస్తున్న నేపథ్యంలో పంచాయతీ కార్యదర్శి కి ఆదేశాలు వచ్చినట్లు తెలిసింది.కాగా ఇదే భూమిపై కొందరు వ్యక్తులు కోర్టులో కేసు వేయగా విచారణలో ఉన్నట్లు తెలిపారు.

## రెండవసారి ఏకగ్రీవ ఎన్నికైన టిడిపి మండల పార్టీ అధ్యక్షుడిగా బొక్క రామచంద్రయ్య ( చంద్రబాబు)



**రఘునాథపల్లి, జూలై 11 ( ప్రజాజ్యోతి):**
తెలుగుదేశం పార్టీ సంస్థ గత రాబోయే ఎన్నికల భాగంగా శుక్రవారం మండల కేంద్రంలో టీడీపీ రాష్ట్ర మాజీ కార్యదర్శి ఎడ్ల మల్లేశం ఆధ్వర్యంలో టీడీపీ పార్టీ మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.టీడీపీ పార్టీ మండల అధ్యక్షుడిగా బొక్క రామచంద్రయ్య(చంద్రబాబు), మండల ప్రధాన కార్యదర్శిగా కొంగరి నర్సింగరావులను రెండవ సారి ఏకగ్రీవంగా ఎన్నికోవడం జరిగింది.అదేవిదంగా టీడీపీ పార్టీ మండల ఉపాధ్యక్షుడిగా నకిర్త సత్తయ్య,బుస్సారీ తానాజీ, కేతావత్ ఈర్య నాయక్,ప్రచార కార్యదర్శిగా మరాటి వీరస్వామి, పర్వత సుమన్, పిన్నింటి మల్లయ్య,కార్య నిర్వాహణ కార్యదర్శిలుగా వెంకటస్వామి, యాదగిరి,కోశాధికారిగా రామగుండం దశరథ,కార్యదర్శులుగా ఉమ్మగొని శ్రీహరి,చెంచు బుచ్చి రెడ్డి,ఎండి అఫ్జల్,తెలుగు యువత మండల అధ్యక్షుడిగా మాస శివశంకర్,ప్రధాన కార్యదర్శి కదునూరి మధుసూదన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిం ది.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు ఉమ్మగొని నర్సయ్య గౌడ్, టిడిపి రాష్ట్ర మాజీ మైనార్టీ సెల్ కార్యదర్శి మహ్మద్ జహం గీర్,వివిధ గ్రామాల నూతన అధ్యక్షులు తుడి యాదగిరి, మాల మల్లేశం,గంగాపురం మహేందర్, గాజులపాటి అజయ్, కొలిశెట్టి వంశీకృష్ణ, పర్వత కిషన్, పన్నాల శ్రీనివాస్,మచ్చ మధు, ఉమ్మగొని శ్రీహరి,బాల్నే శ్రీనివాస్, బానోతు గణేష్,మహ్మద్ సికిందర్, అడ్డూరి శ్రీనివాస్,గండికోట యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# సింగారపు రాజు కు దళిత రత్న అవార్డు బహూకరణ

**- దళిత బహుజనుల సమస్యలపై నిరంతర పోరాటానికి దక్కిన అరుదైన గౌరవం**

**- రాష్ట్ర మంత్రి కొండ సురేఖ చేతుల మీదుగా దళిత రత్న అవార్డు అందుకున్న సింగారపు రాజు**



**వరంగల్ సిటీ, జూలై 11 (ప్రజాజ్యోతి):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతోత్సవాలలో భాగంగా ప్రకటించిన అవార్డులలో గ్రేటర్ వరంగల్ 44వ డివిజన్ సింగారం గ్రామానికి చెందిన సింగారపు రాజు (అంబేద్కర్ రాజు) కు దళిత రత్న అవార్డు ప్రకటించడం జరిగింది. ఈ అవార్డును నగరంలోని క్యాంపు కార్యాలయంలో దేవాదాయ శాఖ మంత్రి వర్యులు కొండ సురేఖ చేతుల మీదుగా సింగారపు రాజు అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ 2000 సం. నుండి నేటి వరకు ఎస్సీ,ఎస్టీ, బీసీ మరియు మైనారిటీల అనేక సమస్యలపై వారి హక్కుల కోసం పోరాటం చేస్తూ దళిత బహుజనులకు జరుగుతున్న అన్యాయాలను అరికట్టడానికి రాస్తారోకోలు, ధర్నాలు చేయడం జరిగింది. ప్రభుత్వం అందిస్తున్న ఎన్నో పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ వారికి అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. అందుకు గాను నా యొక్క సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం దళిత రత్న అవార్డు ప్రకటించడం సంతోషమని, ఈ యొక్క అవార్డుని మంత్రి వర్యులు కొండ సురేఖ చేతుల మీదుగా తీసుకోవడం అదృష్టంగా భావిస్తున్నట్లు, దీనికి సహకరించిన జిల్లా మంత్రివర్యులకు, ఎమ్మెల్యేలకు, ప్రజా ప్రతినిధులకు, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ సంఘాల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ పాఠశాలల రాష్ట్ర నాయకులు రమేష్, జిల్లా నాయకులు రవి, వెంకటేశ్వర్లు, మిత్రులు సింగారపు యాకయ్య, ప్రసాద్, మధుకర్, శ్రీకాంత్, గౌస్ మియా తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దుటకు సహకరించండి

**- నగర మేయర్ గుండు సుధారాణి**

**- కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి వర్తక, వాణిజ్య వ్యాపారస్తులకు అవగాహన**

**- మానవ వ్యర్థాలు బహిరంగ ప్రదేశాల్లో డంపు చేస్తే కఠిన చర్యలు తప్పవు**

**- 14420 టోల్ ఫ్రీ నెంబర్ వినియోగం పై విస్తృత ప్రచారం కల్పించాలి- 120 మైక్రాన్ ల కంటే తక్కువ మందం గల ప్లాస్టిక్ విక్రయం పై నిషేధం**






**వరంగల్ సిటీ, జులై11 (ప్రజాజ్యోతి):**
ప్లాస్టిక్ రహిత వరంగల్ మహానగరంగా తీర్చిదిద్దుటకు అందరి సహకారం అవసరమని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి పేర్కొన్నారు. శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్ లో ప్రజారోగ్య విభాగం, ఆస్కి సంయుక్త ఆధ్వర్యంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్, సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ అంశాలపై (డీ స్లడ్జింగ్ ఆపరేటర్ లతో) నిర్వహించిన సమావేశంలో మేయర్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి పాల్గొని వర్తక వాణిజ్య వ్యాపారస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ నిర్మూలనకు ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా అంకితభావంతో కృషి చేయాలని, 120 మైక్రాన్ కన్నా తక్కువ మందం గల ప్లాస్టిక్ వాడితే పర్యావరణంతో పాటు మానవ ఆరోగ్యానికి ముప్పు వాటిల్లుతుందని, ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయంగా వినియోగం తర్వాత కంపోస్ట్ గా మారే, పర్యావరణానికి విఘాతం కలిగించని బయో డిగ్రేడబుల్ సంచులు ,వస్త్ర, జ్యూట్ సంచులు నిత్యజీవితంలో వాడేలా అవగాహన కల్పించాలన్నారు. మహా నగరంలో ప్లాస్టిక్ సంబంధ ఉత్పత్తులు విక్రయించే దుకాణదారులు ఎలాంటి ప్లాస్టిక్ క్రయ విక్రయాలు జరుపకూడదని, స్టోర్ లో నిలువ ఉండకూడదని, ఒకవేళ ఎవరైనా విక్రయిస్తే సమాచారం అందజేయాలని, నిబంధనలు ఉల్లంఘించి ఎవరైనా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ అమ్మితే లక్ష రూపాయల జరిమానాతో పాటు దుకాణాన్ని మూసివేసి, నిషేధిత ప్లాస్టిక్ ఉత్పత్తులు రవాణా చేసిన వాహనాన్ని సీజ్ చేయడం జరుగుతుందని, ప్లాస్టిక్ ఉత్పత్తుల విక్రయ హోల్ సేల్, రిటైల్ వ్యాపారాలు కార్పొరేషన్ కు సహకరిస్తూ పర్యావరణ హితం కోసం పాటు పడుతూ ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలన్నారు. బల్దియా పరిధి 44 వ డివిజన్ లోని అమ్మవారి పేటలో నగర అవసరాలకు అనుగుణంగా 150 కేఎల్డి సామర్థ్యంతో నిర్మిస్తున్న మానవ వ్యర్థాల శుద్ధీకరణ కేంద్రం సిద్ధం కావడం జరిగిందని, నగర వ్యాప్తంగా 2.50 లక్షల గృహాలు ఉన్నాయని, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ చట్టం – ప్రకారం ప్రతి 3 సం.లకు ఒకసారి సెప్టిక్ ట్యాంక్ శుభ్రం చేయించుకోవాల్సిన అవసరం ఉందని, ఇందుకోసం అధికారికంగా బల్దియా అనుమతులు ఇచ్చిన సెప్టిక్ ట్యాంకర్ ల ద్వారా మాత్రమే శుభ్రం చేయించుకోవాలని తెలిపారు. కార్పొరేషన్ ద్వారా గుర్తించి అనుమతులు ఇచ్చిన ట్యాంకర్ ల ద్వారా మాత్రమే సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ జరగాలని, ట్యాంకర్ లు వ్యర్థాలను విధిగా ఎఫ్ ఎస్ టి పి కి అందజేయాలని, అనధికారిక సెప్టిక్ ట్యాంక్ లు నగరంలో ఎక్కడ పడితే అక్కడ వ్యర్థాలు డంప్ చేస్తే జరిమానాతో పాటు వాహనం సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని అన్నారు. డీ స్లడ్జింగ్ ఆపరేటర్ లు,ప్రజల ఆరోగ్యాన్ని సంరక్షించే దిశ గా అందరూ సహకరించాలని ప్రైవేటు సెప్టిక్ ట్యాంకర్ ఆపరేటర్ లు కార్పొరేషన్ ద్వారా ఎంప్యానల్ చేసుకొని అధికారికంగా సెప్టిక్ ట్యాంక్ లు నిర్వహించుకోవచ్చునని మేయర్ తెలిపారు. బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ వరంగల్ మహానగరాన్ని పరిశుభ్రమైన నగరంగా తీర్చిదిద్దేందుకు అన్ని వర్గాల వారు సహకరించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు. మనుషుల ద్వారా సెప్టిక్ ట్యాంక్ శుభ్రం చేయడాన్ని చట్టం నిషేదించిందని, కేవలం యంత్రాల ద్వారా మాత్రమే శుభ్రపరుచుకోవాలని ఇందుకోసం కార్పొరేషన్ తరపున 14420 టోల్ ఫ్రీ నెంబర్ ను ఏర్పాటు చేశామని, ఇట్టి నెంబర్ పై విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. అనంతరం డి స్లడ్జింగ్ ఆపరేటర్లకు మేయర్, కమిషనర్ లు రక్షక కవచాలు అందజేశారు. ఈ సమావేశంలో ఆదనపు కమిషనర్ జోనా, సీఎం హెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి, ఎం హెచ్ ఓ డాక్టర్ రాజేష్, ఆస్కి కోఆర్డినేటర్ రాజమోహన్ రెడ్డి, శ్వేతా, స్లడ్జింగ్ ఆపరేటర్లు, నగరంలోని వర్తక వాణిజ్య వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఖిలాషాపూర్ ఎంపీపీ ఎస్ పాఠశాలను సందర్శించిన జిల్లా గ్రంథాలయ చైర్మెన్ మారజోడు రాంబాబు




**రఘునాథపల్లి, జులై 11 ( ప్రజాజ్యోతి):** రఘునాథపల్లి మండలంలోని కిలాయిషాపురం గ్రామంలో ఎంపీపీఎస్ పాఠశాలను జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు శుక్రవారం సందర్శించడం జరిగింది. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగే విధంగా కృషిచేసిన హెచ్ఎమ్ ఆలేటి యాదవ రెడ్డి మరియు ఉపాధ్యాయ బృందమును వారు చేసిన కృషిని అభినందించి సన్మానం చేశారు. పాఠశాలకు కావలసిన అవసరాలను అడిగి. తెలుసుకున్నారు తల్లిదండ్రులు శ్రమదానంతో నిర్మిస్తున్న తరగతి గదుల పరిశీలించి పాఠశాల లో ప్రజల భాగస్వామ్యంను అభినందించారు. ఈసందర్భంగా పాఠశాలకు కావలసిన అవసరాలు అదనపు తరగతి గదులు ప్రహరీ గోడ నిర్మాణము విద్యార్థుల సంఖ్యకు సరిపడిన టాయిలెట్స్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారి సహకారంతో ఏర్పాటు చేయవలసిందిగా పాఠశాల ప్రదోపాధ్యాయులు మెమొరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మారజోడు రాంబాబు మాట్లాడుతూ పాఠశాలల విద్యార్థుల సౌకర్యార్థం సమస్యలను మాజీ ఉపముఖ్యమంత్రి, స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తామని వారు అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి జగదీశ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కోళ్ల రావిగౌడ్, నాయకులు తోటకూర రమేష్, మేకల నరేందర్, నామాల బుచ్చయ్య, గొరిగే రవి,యూత్ అధ్యక్షులు మంగు రామకృష్ణ,రంగు సంతోష్ గౌడ్, బండమీది కుమార్, మీసాల వీరన్న, శాగా కుమార్,రాపాక కుమార్ కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సంగెం సతీష్ కి ఉస్మానియా విశ్వవిద్యాలయం జియోఫిజిక్స్ డిపార్ట్మెంట్ లో డాక్టరేట్ పురస్కారం




**చెన్నారావుపేట జులై 11( ప్రజా జ్యోతి):** చెన్నారావుపేట మండలం, ఝల్లి గ్రామానికి చెందిన సంగెం చంద్రయ్య-విజయ ప్రథమ కుమారుడైన సంగెం సతీష్ కు ఉస్మానియా విశ్వవిద్యాలయం, భూభౌతికశాస్త్ర విభాగం నుండి రిజర్వాయర్ క్యారెక్టర్రైజేషన్ స్టడీస్ ఫర్ హైడ్రోకార్బన్ ఎక్స్ప్లోరేషన్ బేస్డ్ ఆన్ 3డి సెస్మిక్ డేటా అఫ్ ఎలమంచిలి%-%రాజోలు ఏరియా క్రిష్ణా%-%గోదావరి బేసిన్ , ఇండియా అనే అంశంపై సతీష్ చేపట్టిన పరిశోధనకు ప్రొఫెసర్ బి. వీరయ్య (భూభౌతికశాస్త్ర డిపార్ట్మెంట్, ఉస్మానియా యూనివర్సిటీ) మార్గదర్శకత్వం వహించారు మరియు శ్ సుబ్రహ్మణ్యం ( జి.ఎం - ) ప్రోత్సాహముతో పూర్తిచేసాడు, అందుకుగాను డాక్టరేట్ డిగ్రీ బిరుదు లభించింది, భూగర్భ హైడ్రోకార్బన్ ( గ్యాస్ మరియు ఆయిల్ ) వనరుల అన్వేషణలో 3డి సెస్మిక్ కీలక విశ్లేషణలతో కూడిన ఈ పరిశోధన శాస్త్రీయ వర్గాల్లో విశేష ప్రాశస్త్యం పొందింది. సంగెం సతీష్ ప్రాథమిక విద్య ఝల్లి గ్రామంలోని వాని-నికేతన్ పాఠశాలలో పూర్తి చేసి మరియు మాద్యమిక విద్యను ప్రభుత్వ గురుకుల పాఠశాల వేలేరు లో పూర్తి చేయగా, ఇంటర్మీడియట్ను వరంగల్లో అభ్యసించారు, అనంతరం డిగ్రీని చందాకాంతయ్య మెమోరియల్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో పూర్తిచేసి, పీజీ మరియు పీహెచ్.డి విద్యను ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్లో కొనసాగించి విజయవంతంగా పూర్తిచేశారు. గ్రామీణ నేపథ్యం నుండి వచ్చి అంతర్జాతీయ ప్రమాణాల పరిశోధనను చేసిన సంగెం సతీష్ కి శుభాకాంక్షలు తెలియజేస్తూ, యువతకు ఇది స్ఫూర్తిదాయక మైలురాయిగా నిలుస్తోంది. శాస్త్రీయ రంగంలో సతీష్ సాధించిన ఈ విజయాన్ని కుటుంబ సభ్యులు, గురువులు, మిత్రులు, గ్రామస్థులు హర్షాతిరేకాలతో అభినందిస్తున్నారు.

# యువత నైపుణ్యాలను పెంపొందించుకోవాలి




**వరగల్ సిటీ, జూలై 11 (ప్రజాజ్యోతి):** నగరంలోని ఏ వి వి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కోడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కళాశాలలో శుక్రవారం "జనాభా పెరుగుదల మనకు వరమో శాపమా" అను అంశంపై చర్చా గోష్టి నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి వక్తగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ భూజేందర్ రెడ్డి హాజరై వాలంటరీల ఉద్దేశించి విద్యార్థుల మధ్య చర్చల అనంతరం మాట్లాడుతూ ప్రపంచ జనాభా 800 కోట్లు మన భారతదేశ జనాభా దాదాపు 150 కోట్లు దగ్గర ఉంది, ఇది ఒక రకంగా ఆందోళన కలిగించే విషయమే కానీ ప్రస్తుతము ప్రపంచంలో అత్యధిక యువశక్తి గలిగిన దేశంగా ప్రపంచ దేశాలు మన వైపు చూస్తున్న తరుణంలో ఇది ఒక వరము అనే భావించవచ్చు. కానీ ఈ యువతకు సరైన నైపుణ్యము స్కిల్స్ అందించినప్పుడే ప్రపంచాన్ని శాసించే అవకాశం మరియు అభివృద్ధి చెందిన దేశంగా మారే అవకాశం ఉందని లేనియెడల రాబోయే రోజుల్లో ఇది భారంగా మారే అవకాశం ఉందని అన్నారు. కావున యువత నైపుణ్యాల పైన దృష్టి సాధించాలని అన్నారు. అనంతరం శ్రీనివాసరావు కోడిమాల మాట్లాడుతూ ప్రపంచంలోని యువతతో మనం పోటీపడాలంటే క్రమశిక్షణ, నైపుణ్యము, మరియు కటోర శ్రమ అవసరమని దీనిని అలవర్చుకున్నప్పుడే మనం అనుకున్నది సాధిస్తామని అప్పుడే మనం ప్రతి ఒక్కరికి తాము అనుకున్న కుటుంబాలను నిర్మించుకునే శక్తి లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పి విజ్ఞాన్, పెండ్యాల మహేందర్, వాలంటీర్లు ఎన్ క్రాంతి, దేవిశ్రీప్రసాద్ ,సాత్విక్, సిద్దు, నవ్య, మిన్ను, చందన, మనవిత తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక క్వారీని పరిశీలించిన మండల అధికారులు



**వెంకటాపురం,జులై 11(ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలం శుక్రవారం రెవిన్యూ డివిజనల్ అధికారి ఆదేశాలు మేరకు స్థానిక తహశీల్దార్ వేణుగోపాల్,ఎస్సై కే తిరుపతిరావు,మండలం లోని రామచంద్రపురం గ్రామంలో గిరిజన సొసైటీ నిర్వహిస్తున్న ఇసుక క్వారీలోని లారీ లోడింగ్,పార్కింగ్ స్థలం గురించి సొసైటీ సభ్యులను టిఎస్ఎండిసి ఉద్యోగులను,లారీ డ్రైవర్స్ ను విచారణ చేయడం జరిగింది. అనంతరం లారీ డ్రైవర్స్ తో రోడ్డు పై వాహనాలు నిలుపరాదని,మద్యం సేవించి వాహనాలు నడప కూడదని, గ్రామాలలో అతి వేగంగా లారీలను నడపొద్దని సూచించారు. నిబంధనలు అతిక్రమించినచో క్రమ శిక్షణ చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల గిర్దావర్ పి విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## బడిబాట పట్టాలంటే ఉచిత బస్సులు పెట్టాలి

### ఎమ్మార్వోకు రిప్రెంటేషన్ అందజేసిన, అలవాల శీను, బీఎస్పీ నాయకులు



**చెన్నారావుపేట జూలై 11 (ప్రజా జ్యోతి):** తెలంగాణ లో బీసీ,ఎస్ స్సీ,ఎస్ టీ రైట్స్ %డ%రాజ్యాధికార సాధన జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ విశారదన్ మహరాజ్ ఆదేశాల మేరకు విద్యార్థులు బడిబాట పట్టాలంటే ఆర్టీసీ ఉచిత బస్సులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ చెన్నారావు పేట ఎం ఆర్ ఓ కి మహమ్మద్ అబిద్,కి రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. విద్యార్థులు పాఠశాలలకు వెళ్లడానికి సరైన రవాణా సౌకర్యాలు లేక గ్రామీణ ఏజెన్సీ ప్రాంతాల్లో అనేక ఇబ్బందులకు గురవుతున్న కారణం చేత ప్రభుత్వమే వారికి పాఠశాల వారీగా ఆర్ టీ సి బస్సులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ.. చెన్నారావుపేట ఎం ఆర్ ఓ కి రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. ఈ డిమాండ్ ను వెంటనే నెరవేర్చకపోతే త్వరలో భారీ ధర్నాకు సిద్ధమవుతామని మండల బీసీ ఎస్సీ ఎస్టీ రైట్స్ అండ్ రాజ్యాధికార సాధన జేఏసీ ఆధ్వర్యంలో పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల బీసీ,ఎస్ స్సీ,ఎస్ టీ -జె ఏ సి నాయకులు ముంజల రాజేందర్ గౌడ్, రామగిరి యాదగిరి స్వామి, ఉప్పుల బిక్షపతి, మద్రి రమేష్,పసునూరి సామేలు,అలువాల శ్రీనివాస్, రోడ్డ మురలీ కృష్ణ కట్కూరి సునీల్,సంఘాల శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేంద్రమంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు



**బయ్యారం,జూలై 11. ప్రజా జ్యోతి:** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలోని బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలను శుక్రవారం మండల పార్టీ కార్యాలయంలో మండల ప్రధాన కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ కేంద్రమంత్రి బండి సంజయ్ ఆశీస్సులతో తెలంగాణకు అనేక నిధులు వస్తున్నాయని, రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి జెండా ఎగురడం ఖాయమని,డబుల్ ఇంజన్ సర్కార్ ఉంటేనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని తెలిపారు. హామీల పేరుతో కాంగ్రెస్ పార్టీ మాయ మాటలతో అధికారంలోకి వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలోఊకేరాంమూర్తి,వన్నంరామారావు,ఉపేంద్ర,శ్రీనివాస్,కురియ వాలచంద్రయ్య,లక్ష్మీపతి,రాంబాబు,నరేష్,ప్రేమ్కుమార్,మహేష్,గాంధీ,తదితరులు పాల్గొన్నారు.

# ఏజన్సీలో వ్యాపారస్తుల జీరో దందా,విచ్చలవిడి వడ్డీ దోపిడీని అరికట్టాలి

**-సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గౌని ఐలయ్య.**

**బయ్యారం, జూలై 11. ప్రజా జ్యోతి:** మహబూబాబాద్ జిల్లా బయ్యారం,గంగారం,కొత్తగూడ తదితర మండలాల ఏజన్సీ గ్రామాలలో వడ్డీ వ్యాపారులు రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారని, అమాయక ఆదివాసీ,గిరిజన రైతు కుటుంబాలను అప్పుల ఊబిలోకి దించి వారిని కోలుకోకుండా చేస్తున్నారని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య అన్నారు. శుక్రవారం బయ్యారం మండలం కంబాలపల్లిలో జరిగిన ఏజన్సీ రైతుల సదస్సులో ఐలయ్య ప్రసంగిస్తూ వ్యాపారుల ఆగడాలు అంతా యింతా కాదని, వీరి వలలో చిక్కిన వారు బయటకు రాలేక చివరకు ఉన్న భూములను అమ్ముకునే కాడికి నెట్టబడుతున్నారని అన్నారు.విత్తనాలను వ్యాపారులే రైతులకు సరఫరా చేస్తున్నారని,వీటికి బిల్లులు కూడా యివ్వకుండా నకిలీ విత్తనాలను రైతులకు అంటగట్టడం వలన దిగుబడి రాక రైతులు నష్టపోయినా కొనుగోలు బిల్లులు లేనందున నష్టపరిహారాన్ని అడిగే హక్కు కూడా వారికి లేకుండా పోతుందని అన్నారు. వ్యాపారులే రైతుల పాసు బుక్కులు తీసుకెళ్ళి సొసైటీనుండి ఎరువులను తెచ్చుకొని వాటిని అదే రైతులకు అదనపు ధరకు విక్రయిస్తున్నారని, పురుగు మందులకు,కలుపు మందులకు కూడా బిల్లులివ్వటంలేదని,వీటన్నిటికీ అధికధరలు,అపరాధ వడ్డీలు వేసుకొని రైతు పంటను వీరే తీసుకొని అందులో నుండి రికవరీ చేసుకొంటున్నారని అన్నారు.పంట దిగుబడికి ఒకటిరెండు నెలల ముందు ఇచ్చే ఎరువులకు,పురుగు మందులకు కూడా 6 నెలల వడ్డీ తీసుకొంటున్నారని, పంటకు పెట్టుబడి పెడుతున్నందున రైతు పంటను వేరే చోట అమ్మనీయకుండా బయట మార్కెట్ కంటే క్వింటాలుకు 100,200 తక్కువ రేటుకు వీరు పంటను కొంటున్నారని, అధిక వడ్డీ, అపరాధ వడ్డీతో సహా రాబట్టుకొని మిగిలిన డబ్బులను కూడా సకాలంలో యివ్వకుండా నెలల తరబడి ఆలశ్యం చేసి వారి వ్యాపారాల రొటేషన్ కు వాడుకొంటున్నారని విమర్శించారు. రైతులు బోర్ వేసుకోవాలంటే వ్యాపారస్తుడే బోరుబండిని మాట్లాడి వేయిస్తాడని, ఆబోరుకు కావాల్సిన మోటార్ ను యీయనే యిప్పిస్తాడని, వీటి ఖర్చుకు డబల్ రేటు వేసుకొని, వాటికి వడ్డీ వేసుకొని రైతుల పంటలనుండి జమ



చేసుకొంటాడని అన్నారు. యింకా కొందరు వ్యాపారులు ఖండామానుల దోపిడీకి కూడా పాల్పడుతున్నారని, వీరి దోపిడీ దందా గురించి ఎవరికైనా చెబితే వారికి పెట్టుబడి పెట్టబోమని బెదిరిస్తుంటారని, వడ్డీ వ్యాపారం,పంటల కొనుగోలు వ్యాపారం చేస్తున్న వీరెవరికి లైసెన్సులు లేవని అన్నారు. కోట్ల రూపాయల జీరో వ్యాపార దందాకు పాల్పడుతున్న వీరి దోపిడీని ప్రభుత్వాధికారులెవరూ పట్టించుకోవటం లేదన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా అడ్డూ అదుపూ లేకుండా సాగుతున్న ఈ దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేశారు. గతంలో విప్లవ పార్టీ ఆధ్వర్యంలో రద్దయిన వడ్డీ వ్యాపారుల దోపిడీ తిరిగి తలెత్తడమే కాకుండా ఏజన్సీ వాసులను పీల్చి పిప్పి చేస్తున్నదని, ఈ దోపిడీని అరికట్టడానికి ఏజన్సీ రైతాంగం ఐక్యంగా ముందుకు రావాలని కోరారు. గిరిజన ఆదివాసి రైతులను తమ కంబంధ హస్తాల్లో బంధించి, వారిని నిలువు దోపిడీ చేస్తున్న జీరో వ్యాపారుల దందాను అడ్డుకోవటానికి దశల వారీ ఆందోళనకు సిద్ధం కావాలని ఆయన పార్టీ శ్రేణులకు,ప్రజలకు పిలుపునిచ్చారు.పార్టీ డివిజన్ నాయకులు బానోత్ నర్సింహ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో బండారి ఐలయ్య,నందగిరి వెంకటేశ్వర్లు,యాకన్న, మోకాళ్ళ మురళీ క్రిష్ణ,పూనెం బిక్షం ప్రసంగించారు.అనంతరం కంబాలపల్లిలో ప్రదర్శన నిర్వహించారు.మేకపోతుల నాగేశ్వరరావు,రాకేష్,గంగారపు బిక్షపతి,చింతా క్రిష్ణ, కుక్కమూడి జనార్దన్,అవిరె నారాయణ, చందు వీరన్న,శోభన్,భూక్యా రాము,బానోత్ హెూళీ,పూనెం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు విజయమే లక్ష్యంగా పనిచేయాలి

**- మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి**

**రాయపర్తి జూలై 11 ప్రజా జ్యోతి:** గన్నారం గ్రామంలోని పార్టీ కార్యకర్తలు నాయకులు టిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని మాజీ ఎంపీపీ అనిమి రెడ్డి అన్నారు. శుక్రవారంరాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు శుక్రవారంవరంగల్ జిల్లా రాయపర్తి మండలం గన్నారం గ్రామంలోరాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కొరకు సన్నాహక సమావేశం ఏర్పాటు చేసిన బీ ఆర్ ఎస్ పార్టీ గ్రామ కమిటీ నాయకులు.ఈ సన్నాహక సమావేశం గ్రామ పార్టీ అధ్యక్షులు ఊశ్లేంగల సుధాకర్, మాజీ సర్పంచ్ కుక్కల భాస్కర్ అధ్యక్షతన ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమం లో మండల పార్టీ నాయకులు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థలలో బీఆర్ఎస్ పార్టీ గెలుపు దిశగా అందరు కలిసి పనిచేయాలి అని పిలుపు ఇచ్చినరాయపర్తి బీ ఆర్ ఎస్ మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు



కుమార్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ సీనియర్ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ నాయకులు సంకినేని ఎల్లస్వామి, చందు రామ్ స్థానిక నాయకులు అయిన పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీఓ కార్యాలయంలో వన మహోత్సవం

**పరకాల, జూలై 11, (ప్రజా జ్యోతి):** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 2025 వన మహోత్సవం కార్యక్రమం లో భాగంగా పరకాల మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో మండల ప్రత్యేక అధికారి డా. కె విజయ భాస్కర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులుతో కలిసి మొక్కలు నాటారు. మండల ప్రత్యేక అధికారి మాట్లాడుతూ ఇటీవల రోడ్డు విస్తరణ, గృహ నిర్మాణం వ్యవసాయం చేయడం లాంటి కారణాల వలన అడవులు నరకడంతో వాతావరణంలో పర్యావరణ సమతుల్యత లోపం



వలన సకాలంలో వర్షాలు కురువక విపరీతమైన వేడి ఉక్కపోత భరించలేక పోతున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్యాలయ పర్యవేక్షకులు సిహెచ్ శైలశ్రీ, ఏపీఓ ఇందిర, ఈసీ రజనీకాంత్, కార్యాలయ, ఈ.జీ.యస్ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# బైక్ ప్రమాదంలో మృతి చెందిన గాడి పెల్లి రంజిత్ కుటుంబ సభ్యులను పరామర్శ

**ఆర్థిక సహాయం అందజేత**

**కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి**

**గాయ పర్తి జూలై 11 ప్రజా జ్యోతి:** బైక్ ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందిన గాడి పెల్లి రంజిత్ కుటుంబ సభ్యులను శుక్రవారం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి ఆర్థిక సహాయం అందించారు.పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి,టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం రాయపర్తి మండలం, మైలారం గ్రామానికి చెందిన మండల పార్టీ యూత్ నాయకులు గాడి పెల్లి మహేష్ తమ్ముడు గాడిపెల్లి రంజిత్ గురువారం ప్రమాదవశాత్తు బైక్ ప్రమాదంలోమరణించగా వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి,కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించినా రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి మైలరం గ్రామ తాజా మాజీ సర్పంచి లేతకుల సుమతి-యాదవ రెడ్డి.ఈ కార్యక్రమంలోమండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చిర్ర మల్లయ్య,మాజీ ఎంపీటీసీ గాడిపెల్లి వెంకన్న మండల నాయకులు చిర్ర రవి,,మండల పార్టీ నాయకులు గ్రామ సోషల్ మీడియా కోఆర్డినేటర్ చిర్ర శ్రీధర్, మరియు బచ్చలి యాకయ్య చిర్ర ఎల్లయ్య,రాములు,చిర్ర రాములు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# చెన్నారావుపేట పోలీస్ స్టేషన్ను తనిఖీ చేసిన డిసిపి అంకిత్.



**చెన్నారావుపేట జూలై11(ప్రజా జ్యోతి):** చెన్నారావుపేట పోలీస్ స్టేషన్ సందర్శించి స్టేషన్లోని పలు రకాల రికార్డులను పరిశీలించి, స్టేషన్ లో నమోదు అవుతున్న కేసుల గురించి తెలుసుకున్నారు. నర్సంపేట ఏసిపి రవీందర్ రెడ్డి, నెక్కొండ సిఐ పాల్గొన్నారు.

# కుక్కలు నియంత్రణకు చర్యలు చేపట్టాలి

**జి ఎం పి ఎస్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్.**

**చెన్నారావుపేట జూలై 11(ప్రజా జ్యోతి):** గ్రామాలలో కుక్కలు పెరిగి గొర్రెలు, మేకలపై దాడి చేసి చంపుతున్నాయని వాటి నియంత్రణపై ప్రభుత్వం చర్యలు చేపట్టాలని తెలంగాణ గొర్రెలు,మేకల పెంపకందార్ల సంఘంట జీఎంపిఎస్ఈ వరంగల్ జిల్లా కార్యదర్శి ప్రభుత్వాన్ని కోరారు.శుక్రవారం రోజున వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలని కి



చెందిన కోరే బాబు,అల్లి బిక్షపతి గొర్రెల మంద పై కుక్కలు దాడి చేయగా 11 గొర్రెలు తీవ్ర గాయాల పాలయ్యాయి, నాలుగు గొర్రెలు చనిపోవడం జరిగింది, విషయం తెలుసుకొని జీఎంపిఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి, స్థానిక వెటర్నరీ డాక్టర్ మంజుల్ కి ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వగా గాయపడిన గొర్రెలకు చికిత్స అందించారు, అనంతరం జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో, జిల్లాలో గొర్రెల మందల పై కుక్కలు దాడులు రోజురోజుకు పెరుగుతున్నాయని, గొర్రెల కాపరులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన చెందారు, ఉమ్మడి రాష్ట్రంలో గొర్రెలకు,మేకలకు ప్రభుత్వం ఇన్సూరెన్స్ చేయించేదని, కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి ఇప్పటివరకు ఏ ఒక్క గొర్రె కూడా ప్రభుత్వం ఇన్సూరెన్స్ చేయించలేదని అన్నారు, ప్రత్యేక రాష్ట్రంలో గొర్రెల కాపరులకు ఒరిగిందేమీ లేదని ఆయన మండిపడ్డారు, ప్రతి సంవత్సరం గొర్రెలకు ఉచితంగా మూడుసార్లు నటల మందు పంపిణీ చేసేదని, కానీ సంవత్సరం కాలం నుండి నటల మందు అందించడంలో ప్రభుత్వం విఫలం అయిందని అన్నారు, ప్రభుత్వ పశు వైద్యశాలలో సరైన మందులు లేక పెంపకం దారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని అన్నారు, గొర్రెలు కుక్కల దాడిలో, యాక్సిడెంట్లో, అనేక విధాలుగా చనిపోయిన గొర్రెలకు మూగజీవాలకు ఇన్సూరెన్స్ తో సంబంధం లేకుండా బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు, ఇప్పటికైనా కుక్కలు నియంత్రణకు చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో మండల నాయకులు బోయిని నాగరాజు, మంగ జగన్, కుక్కల సతీష్ తదితరులు ఉన్నారు.

# నా విధులకు ఆటంకం కలిగిస్తున్న విద్యార్థి నాయకులు

**ఒకరోజు కూడా సెలవు పెట్టకుండా పనిచేస్తున్నా**

**పరకాల మండల ఎంఈఓ రమాదేవి**





**పరకాల, జూలై 11,(ప్రజా జ్యోతి)::** దినపత్రికలో ప్రచురించిబడిన వార్త “విధులకు దుమ్మా కొడుతున్న పరకాల మండల విద్యా శాఖధికారి” అను వార్తకు పరకాల ఎంఈఓ రమాదేవి పత్రిక ముఖంగా వివరణ ఇవ్వడం జరిగింది. ఎంఈఓ వివరణ ప్రకారం గురువారం దినపత్రికలో విధులకు దుమ్మా కొడుతున్న మండల విద్యాశాఖ అధికారి అని ప్రచురించిన విషయంలో ఎలాంటి వాస్తవం లేదు. నేను జిల్లా పరిషత్ఉన్నత పాఠశాల వెల్లంపల్లిలో ప్రధానోపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తూ, మండల విద్యాశాఖ అధికారిగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నాను. ప్రతిరోజు మండలంలోని 26 పాఠశాలలో రోజుకు ఏదో ఒక పాఠశాలను తనిఖీ చేస్తూ, విద్యార్థుల సంఖ్యను పెంచుటకు, జిల్లా విద్యాశాఖాధికారి ఆదేశాలను తెలియజేస్తూ మండలంలోని అన్ని యాజమాన్య ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నారని తెలిపారు. అలాగే వెంకటాపూర్ గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తూ, వారానికి రెండు రోజులు గ్రామానికి వెళ్తూ ఇందిరమ్మ ఇండ్లు పెన్షన్లు రేషన్ కార్డులకు సంబంధించిన పనుల పై సమీక్ష చేయడం జరుగుతుంది. మండల స్థాయి, జిల్లా స్థాయి సమావేశాలకు హాజరు కావడం జరుగుతుంది. పాఠశాల పున: ప్రారంభం అయినప్పటి నుండి ఇప్పటివరకు ఒక్కరోజు సెలవు తీసుకోకుండా విధులు నిర్వహిస్తున్నాను. కానీ ఎస్.ఎఫ్.ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ మండల విద్యావనరుల కేంద్రం (ఎంఆర్సి) కి వచ్చి నాతో మాట్లాడినప్పుడు ఎంపీడీవో ఆఫీస్ లో మీటింగ్ ఉంది తర్వాత వచ్చి మాట్లాడతాను అని చెప్పడం జరిగింది. కాని నేను ఎంపీడీవో ఆఫీస్ లో మీటింగ్ లో ఉన్న సమయంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ నాకు వినతిపత్రం ఇవ్వకుండా నేను ఎంఆర్సి నుండి ఎంపీడీవో ఆఫీస్ కు సమావేశానికి వెళ్ళిన తర్వాత ఎమ్మార్సీలో నేను కూర్చున్న టేబుల్ దగ్గర ఖాళీ కుర్చికి వినతిపత్రం ఇస్తూ, నినాదాలు చేస్తూ, ఫోటో లు వార్త పత్రికలకు ఇవ్వడం జరిగింది. కాని నిన్న దినపత్రికలో ప్రచురించిన విధులకు దుమ్మా కొడుతున్న మండల విద్యాశాఖ అధికారి అను వార్తలలో నిజం లేదని తెలుపుతు మంద శ్రీకాంత్ తన పదవిని అడ్డం పెట్టుకొని నా విధులు నిర్వహించుటకు ఆటంకం కలిగిస్తూ, ఎప్పుడు బెదిరింపు దోరణితో వ్యవరిస్తున్నాడని పేర్కొన్నారు.

# రాష్ట్ర గవర్నర్‌తో రెడ్ క్రాస్ ప్రతినిధుల సమావేశం





**హనుమకొండ జిల్లా ప్రతినిధి: జూలై 11,(ప్రజా జ్యోతి)::** తెలంగాణ రాష్ట్ర గవర్నర్ మరియు రాష్ట్ర రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు జిష్ణు దేవ్ వర్మను రాష్ట్రంలోని రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్లు, రాష్ట్ర పాలకమండలి సభ్యులు శుక్రవారం హైదరాబాద్ లోని రాజభవన్‌లో మర్యాదపూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్ఛం అందజేసి విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ టిబి ముక్త భారత్ అభియాన్ లో భాగంగా తెలంగాణ టిబి రహిత రాష్ట్రంగా మారేలా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రతి జిల్లాలో రక్తనిధి కేంద్రాలు, రక్తం నిల్వ కేంద్రాలు ఏర్పాటు చేసి అవసరమైనప్పుడు రక్తం అందుబాటులో ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్ర రెడ్ క్రాస్ సమాజానికి విశేష సేవలు అందించిందని, ఇకముందు కూడా ఇదే పద్ధతిలో మన రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో నిలిచేలా తన వంతుగా అన్ని విధాలుగా సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా చైర్మన్ డా. పి. విజయచందర్ రెడ్డి, రాష్ట్ర పాలకమండలి సభ్యులు ఈ.వి. శ్రీనివాస్ రావు, మేడ్చల్ మల్కాజిగిరి చైర్మన్ రాజేశ్వరరావు, రంగారెడ్డి చైర్మన్ నరసింహ రెడ్డి, సంగారెడ్డి చైర్మన్ వనజ రెడ్డి, నిజామాబాద్ రాష్ట్ర పాలక మండలి సభ్యుడు తోట రాజశేఖర్, నాగర్‌కర్నూలు రాష్ట్ర పాలకమండలి సభ్యులు రమేష్ రెడ్డి పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పాలాభిషేకం



**హసన్‌పర్తి, జూలై-11(ప్రజాజ్యోతి):** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తున్నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, మంత్రివర్గ సభ్యులకు హసన్‌పర్తి మండల కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా కృతజ్ఞతలు తెలిపారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి నేతృత్వంలో టపాసులు కాల్చి, పాలాభిషేకం చేసి ఆనందోత్సాహంతో నిర్వహించిన ఈ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హనుమకొండ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ మంత్రివర్గ సమావేశంలో బీసీలకు స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్లను కల్పించేందుకు ముఖ్యమంత్రి చొరవ తీసుకున్నారు. గతంలో బీసీ డిక్లరేషన్ సభలో ఇచ్చిన హామీ ప్రకారం ఈ చారిత్రాత్మక నిర్ణయం తీసుకోవడం అభినందనీయం అన్నారు. 2018 చట్టాన్ని సవరించిన ప్రభుత్వం బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో జరిగిన సమావేశంలో బీసీలకు విద్య, ఉద్యోగం, రాజకీయాల్లో న్యాయం కల్పించాలన్న దిశగా చర్యలు తీసుకోవడాన్ని స్వాగతిస్తున్నాం. ఇప్పటికే శాసనసభ బిల్లును ఆమోదించి గవర్నర్ ద్వారా రాష్ట్రపతికి నివేదించడం తెలిసిందే. ఈ నిర్ణయం సామాజిక న్యాయానికి కొత్త పుంతలు తొక్కుతుందన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు, మంత్రివర్గ సభ్యులకు, స్థానిక ఎమ్మెల్యే నాగరాజుకు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. బీసీల హక్కుల కోసం పోరాడుతున్న కాంగ్రెస్ పార్టీకి బీసీ సామాజిక వర్గం మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో హనుమకొండ కిసాన్ జిల్లా అధ్యక్షుడు పింగిలి వెంకట్రామ్ నరసింహారెడ్డి, ఆత్మకూర్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ తంగేలపల్లి తిరుపతి, 66వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్, సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, బూత్ స్థాయి కార్యకర్తలు, గ్రామ స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు రిజర్వేషన్ల పై ముఖ్యమంత్రి కి ధన్యవాదములు

**యువజన కాంగ్రెస్ నేత జక్కుల గణేష్ యాదవ్**



**హసన్ పర్తి, జూలై-11(ప్రజాజ్యోతి):** బీసీలకు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామన్న సీఎం రేవంత్ రెడ్డికి యువజన కాంగ్రెస్ నేత జక్కుల గణేష్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. బీసీల తరఫున సీఎం రేవంత్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. రాహుల్ గాంధీ ఆలోచనలకు అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అకుంఠిత దీక్షతో రాష్ట్రంలో కుల గణన నిర్వహించడం దేశానికి ఆదర్శంగా నిలిచిందని గణేష్ యాదవ్ పేర్కొన్నారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు బీసీలకు రిజర్వేషన్లపై కేబినెట్ ఆమోదం పలకడం హర్షణీయమని అభిప్రాయపడ్డారు. బీసీలకు పార్టీ అధ్యక్ష పదవి ఇవ్వలేని బీఆర్ఎస్, బీజేపీ పార్టీ లకు బీసీలపై మాట్లాడే నైతిక అర్హత లేదని విమర్శించారు. రానున్న స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీలను బీసీలు భూస్థాపితం చేస్తారని జక్కుల గణేష్ య

# మహిళా శక్తి సంబరాల కళాజాత



**ప్రజాజ్యోతి-మొగుళ్ళ పల్లి( జూలై 11):** జిల్లా కలెక్టర్, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారుల ఆదేశాల మేరకు ప్రజా ప్రభుత్వం తలపెట్టిన ఇందిరా మహిళ శక్తి సంబరాలలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల ఆధ్వర్యంలో మహిళా శక్తి కార్యక్రమాలపై కళాజాత కార్యక్రమం నిర్వహించారు. గ్రామీణ మహిళల ఆర్థిక అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. మహిళల కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు వారి అభివృద్ధికి తీసుకుంటున్న పథకాలపై ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల సమైక్య ఏపిఎం రవివర్మ, సీసీలు బాబురావు, శ్రీనివాస్ ,ప్రవీణ్, మహిళలు, వివో ఏలు,కళాకారులు ఎర్రన్న, శిరీష,సుమలత, పులి రాధిక, ప్రవీణ్ కుమార్,మధుబాబు, శంకర్, రవి, శ్యామల, స్వాతి,స్వప్న, విజయ్ కుమార్, యాకూబ్, అనిత, ఎండి ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళాశక్తి కార్యక్రమాలపై విస్తృత అవగాహన



**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి):** మహిళా సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వంప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాల గురించి మహిళా సంఘాల సభ్యులకు విస్తృత స్థాయిలోఅవగాహనకల్పిస్తున్నారు .అందులో భాగంగా ములుగు జిల్లా కలెక్టర్ దివాకర ఆదేశాల మేరకు డిఆర్డీఓ సంపత్ రావు,జిల్లా పౌరసంబంధాల అధికారి ఎండి రఫీక్ నేతృత్వంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళా బృందాలు మహిళా సాధికారత కార్యక్రమాలపై శుక్రవారం ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవిపేటలో కళా బృందంచే కళాజాత ప్రదర్శనలు నిర్వహించారు. వడ్డీ లేని రుణాలు,మహిళా సాధికారత,ఉచిత బస్సు ప్రయాణం,ఆరు గ్యారంటీల అమలు,మహిళా శక్తి కాంటీన్ లు,పెట్రోల్ బంకుల నిర్వహణ,సోలార్ పవర్ యూనిట్లు తదితర వాటిపై అవగాహన కల్పించారు. ఈ బృందంలో కళాకారులు రాగుల శంకర్,బుచ్చన్న, రవి,సురేష్విజయ్,నరేష్, తిరుపతి,రాజేందర్,శోభ పాల్గొన్నారు.

# కోటగుళ్లలో ఈసీఐఎల్ ఆఫీసర్ టెక్నికల్ శాలిని ప్రత్యేక పూజలు



**గణపురం ప్రజాజ్యోతి జూలై 12:**
కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో శుక్రవారం ఎలక్ట్రానిక్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఈసీఐఎల్ హైదరాబాద్ ఆఫీసర్ టెక్నికల్ శాలిని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు వినయ్ ఆమెను సాదరంగా ఆహ్వానించి గణపతి, నందీశ్వరుడు, గణపేశ్వరునికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం కోటగుళ్ళ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలను అందజేశారు.

# టిపిసిసి ఉపాధ్యక్షులు ఝాన్సీ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించము

**అనామకుడిని అందలమెక్కిస్తే అమ్మ పైనే అపనిందలా-చెర్లపాలెంలో చెల్లని మొఖానికి చరిత్ర ఏం తెలుసు**

**మట్టిని, గుట్టలను మింగే నువ్వా నీతులు వల్లించేది -రాయపర్తి మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు చిర్ర మల్లయ్య**



**రాయపర్తి జూలై 11 ప్రజా జ్యోతి:**
టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు హనుమాన్ల ఝాన్సీ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించబోమని రాయపర్తి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చిర్ర మల్లయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం రాయపర్తి మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు సినిమాల్లో కమెడియన్ డ్రామాల్లో జోకర్ వలె పాలకుర్తి నియోజకవర్గం లో రాజకీయ బ్రోకర్ గా మారిన తిరుపతిరెడ్డి ఇకనైనా నీ నీచ బుద్ధి మానుకోవాలని హెచ్చరించారు. నీతులు పలికే నిరంజన్ రెడ్డిని నమ్ముకుంటే నిండామునిగిపోతావు అన్నారు. సీనియర్ నేతననీ చెప్పుకునే నిరంజన్ రెడ్డి గోతులు తీయడం నీకు అలవాటే కదా అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు అర్థం తెలియని, రాజకీయాల్లో ఓనమాలు కూడా నేర్వని ఓ అనామకుడిని తీసుకువచ్చి అందలం ఎక్కిస్తే అమ్మ పైనే అపనిందలు వేస్తున్నావా....? మట్టిలో కొట్టుకుపోతావ్ అన్నారు. ఏడుకొండల వెంకటేశ్వర స్వామి పేరు పెట్టుకొని (తిరుపతిరెడ్డి) రాయపర్తి మండలంలోని కొలన్ పల్లి పెద్దగుట్టలు మాయం చేసేందుకు పన్నాగం పన్నినందుకే కదా నిన్ను పక్కన పెట్టింది మర్చిపోయావా? అని హెచ్చరించారు. పాలకుర్తి నియోజకవర్గం లోని చెరువులు, కుంటల్లో ఉన్న రేగడి మట్టిని, ఇటుక బట్టీలకు అడ్డగోలుగా అమ్ముకున్నా విషయం గుర్తుకు లేదా? అని ఎద్దేవ చేశారు. పాలకుర్తి లేడీ టైగర్ ఝాన్సీ రెడ్డి రాక కు ముందు అసలు నువ్వు ఎవరో ఈ ప్రజలకు తెలుసా? అని ప్రశ్నించారు. అమ్మరాక కంటే ముందు గులాబీ కండువా భుజాన వేసుకుని సొంత గ్రామం అయినా చర్లపాలెంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ ఎంపీటీసీ ఓడించిన చరిత్ర నీది కాదా, ఇంత చేసిన నువ్వా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడివాఅని ఎద్దేవ చేశారు. రాణీ రుద్రమదేవి, సమ్మక్క-సారలమ్మ, చాకలి ఐలమ్మలను గన్న పోరుగడ్డ ఓరుగల్లు నీలాంటి తిన్నింటి వాసాలు లెక్కపెట్టే అయోగ్యుడీ వి. ఇప్పటికైనా పద్ధతి మార్చుకోకుంటే పాలకుర్తి నియోజకవర్గం నుండి పారద్రోల వలసి వస్తుంది జాగ్రత్త అని హెచ్చరించారు. తిక్కల వేషాలు వెర్రి మాటలు ఎకిల చేష్టలు మానుకోకుంటే పాలకుర్తి నియోజకవర్గం నుండి పారద్రోలాల్సి వస్తుంది బిడ్డా తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు.

# విద్యుత్ సమస్యలపై ,రైతుల కోసం పొలం బాట

**-కరెంటు టెక్నికల్ డిఈ హీరా లాల్.**



**బయ్యారం,జూలై 11. ప్రజా జ్యోతి:**
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోని బయ్యారం గ్రామంలో రైతుల విద్యుత్ సమస్యలపై పొలంబాట కార్యక్రమంలో బయ్యారం విద్యుత్ శాఖ ఏఈ సుమన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహబూబాబాద్ జిల్లా టెక్నికల్ డిఈ హీరాలాల్ పాల్గొని మాట్లాడుతూ రైతులు పొలంలోని విద్యుత్ స్తంభాలు పక్కకు ఒరిగిన విద్యుత్తు లైన్లు కిందకు వేలాడుతూ కనిపిస్తున్న వాటిని విద్యుత్ అధికారులకు సమస్యను వివరించి పరిష్కరించుకోవాలని విద్యుత్ ప్రమాదాలను అరికట్టేందుకు అనేక జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. రైతుల విద్యుత్ మోటార్లకు విధిగా కెపాసిటర్లను ఉపయోగించి నాణ్యమైన విద్యుత్ ను పొందవచ్చు. లైన్ లోపాలను కొత్త పోల్స్ వేసుకొని సరి చేసుకోవాలనీ, డిమాండ్ సైడ్‌మేనేజ్మెంట్ చర్యలు అవసరంమేరకుఉపయోగించుకోవాలన్నారు. వ్యక్తిగతభద్రతకోసం విద్యుత్‌వినియోగంలోఎర్తింగునువిధిగాఉపయోగించుకోవాలి. విద్యుత్ మోటార్లు, గృహోపకరణాల వాడకంలో వైర్ జాయింట్ లేకుండా పటిష్ట భద్రతాపరమైన చర్యలు తీసుకొని జాగ్రత్తలు వహించాలనీ అనుభవం లేని అజాగ్రత్తగా విద్యుత్ రిపేరు పనులు చేయరాదని అన్నారు. విద్యుత్ ప్రమాదాల సమయంలో విద్యుత్ టోల్ ఫ్రీ నెంబర్ 1912 ను వినియోగదారులు ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, విద్యుత్ శాఖ సిబ్బంది, వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

# 1,32,604 రూ. విరాళం అందజేసిన దాతలు



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, జూలై 11.**
భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని జి.ఎం.ఆర్ నందనం వెంచర్ లో నూతనంగా నిర్మిస్తున్న గణపతి మండపం నిర్మాణం కోసం దాతలు విరాళాలు ప్రకటించడం జరిగినది. వివరాల్లోకి వెళితే వెంచర్ కుటుంబ సభ్యులైన గ్యాదంగి తిరుపతి 51,516, రూపాయలు, రాచమడుగు లక్ష్మణ్ రావు 30,456 రూపాయలు, గారపాటి బాబురావు 25,516 రూపాయలు, గీట్ల సంపత్ రెడ్డి 25116 రూపాయల చొప్పున మొత్తం1,32,604 రూపాయలు గణపతి మండపం నిర్మాణం కోసం అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా వారికి జి.ఎం.ఆర్ వెంచర్ సభ్యులందరూ కృతజ్ఞతలు తెలియడం జరిగింది.

# నేడు విద్యుత్ అంతరాయం

**గణపురం ప్రజా జ్యోతి జూలై 11:**
గణపురం మండలంలో రెండవ శనివారం రోజున 33/11కేవీ గణపురం, చెల్పూర్, కొండపూర్,సబ్ స్టేషన్ లో విద్యుత్ మరమత్తులు జరుగుతున్నాయి, కావున అట్టి సబ్ స్టేషన్ పరిధి లోని విద్యుత్ వినియోగ దారులకు ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుంది, కావున వినియోగదారులు సహకరించగలరని విద్యుత్ ఏఈ వెంకటరమణ కోరారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన

**గణపురం మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు ఊర నవీన్ రావు**



**గణపురం ప్రజా జ్యోతి జూలై 11:** భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా నూతనంగా నియమితులైన నరపరాజు రామచంద్ర రావు ను గురువారం హైదరాబాదులోని తన నివాసంలో మండల అధ్యక్షుడు ఊర నవీన్ రావు ఇతర బిజెపి నాయకులతో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం సంబంధించి శాలువాతో ఘనంగా సత్కరించారు. గ్రామస్థాయి నుండి భారతీయ జనతా పార్టీ అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేయాలని నూతన రాష్ట్ర అధ్యక్షులు నడపరాజు రామచంద్రరావు సూచించినట్లు నవీన్ రావు తెలిపారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**- డిఎస్పీ రవీందర్.. ఎస్సై చల్లా రాజు..**



**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):**
ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవిపేట గ్రామంలో ఇటీవల మనస్తాపంతో యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటనపై వెంకటాపూర్ పోలీసులు స్పందించి బాధిత కుటుంబానికి శుక్రవారం ములుగు డిఎస్పీ రవీందర్, వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం రూ.2 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. నిరుపేద అయిన చాంద్ పాషా గత వారం రోజుల క్రితం అకస్మాత్తుగా మృతి చెందినందున వారి కుటుంబానికి పోలీస్ శాఖ తరుపున ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు. మహమ్మద్ చాంద్ పాషా ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలియజేస్తూ కుటుంబ సభ్యులకు మనో ధైర్యం కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పురుగుల మందు తాగి వ్యక్తి మృతి



**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి మృతి చెందిన సంఘటన వెంకటాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బౌసింగ్ పల్లిలో జరిగింది. వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు కథనం ప్రకారం వెంకటాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బౌసింగ్ పల్లికి చెందిన ల్యాదెల్ల నరేష్ అనే వ్యక్తి ఆర్థిక ఇబ్బందులతో ఈనెల 7న పురుగుల మందు త్రాగడం జరిగిందని ఎస్సై తెలిపారు. చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మృతి చెందినట్లు పేర్కొన్నారు. కాగా మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మహాముత్తారం,జూలై 11. ప్రజాజ్యోతి:
మహాముత్తారం విద్యుత్ ఉపకేంద్రం పరిధిలోని గ్రామాలలో రెండవ శనివారం మెయింటెన్స్ లో భాగంగా 33/11కేవీ సబ్ స్టేషన్ మరమత్తులు కారణంగా ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని విద్యుత్ అధికారులు తెలిపారు.ఆయా గ్రామాల విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని అధికారులు కోరారు.

# స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42% హర్షనీయం

**పాలాభిషేకం చేసిన మండల నాయకులు**



కొత్తగూడ జులై 10(ప్రజాజ్యోతి:
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ గ్రామీణ అభివృద్ధి శాఖ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీ శ్రీమతి దనసరి అనసూయ సీతక్క. బీసీ సంక్షేమ శాఖ %ద% రవాణా శాఖ మంత్రివర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ చిత్ర పటాలకు పాలాభిషేకం చేసిన కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు .. బాణాసంచా ( టపాకాయలు ) కాల్చి "ఆనందం పంచుకున్న" సంబరాలు జరుపుకున్న కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించినందుకు రాష్ట్ర మంత్రులకు ధన్యవాదములు కృతజ్ఞతలు తెలిపిన ( బీసీ ) నాయకులు ప్రజలు మరియు అనుబంధ సంఘాల నాయకులు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య.సుంకరబోయిన మొగిలి యాదవ్ కొత్తగూడ బ్లాక్ అధ్యక్షులు. లావణ్య వెంకన్న జిల్లా నాయకులు. బానోత్ విజయ రూప్సింగ్ ఎక్స్ ఎంపీపీ %ద% జిల్లా ప్రధాన కార్యదర్శి. కాడబోయిన జంపయ్య ఎక్స్ వైస్ ఎంపీపీ.ఇర్ప రాజేశ్వర్ మండల అధికార ప్రతినిధి.బొల్లు రమేష్ నర్సంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్.కర్ర జనార్దన్ రెడ్డి కొత్తగూడ బ్లాక్ ఉపాధ్యక్షులు. మల్లెల రణధీర్ స్థానిక మాజీ సర్పంచ్ .బోయినేని ప్రశాంత్ రెడ్డి యూత్ మండల అధ్యక్షులు. హలవత్ సాలు కి సురేష్ ఎక్స్ ఎంపిటిసి కొత్తగూడ.బూర్కా పుష్పలత నరేందర్ ఎక్స్ ఎంపిటిసి కొత్తగూడ. నోముల ప్రశాంత్ యాదవ్ జిల్లా యూత్ నాయకులు.వల్లపు రంజిత్ జిల్లా ఓబీసీ నాయకులు.వెలుదండి వేణు కొత్తగూడ టౌన్ ఉపాధ్యక్షులు.కాయితోజు ఉపేంద్ర చారి బ్లాక్ ప్రధాన కార్యదర్శి.కందుల సందీప్.కే దాసు ప్రసాద్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు.సిరిగిరి సురేష్ సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్.సోలం వెంకన్న మండల నాయకులు .చొప్పరి కుమార్ యూత్ ఉపాధ్యక్షులు. కత్రోజు బిక్షపతి . దేవర శ్యాంసుందర్ పాకాల స్వామి .తోలేం అనంతరావు.మెకానిక్ కృష్ణ. హంస వెంకట్ నారాయణ.గుంటుక రమేష్ , శ్రీను సంఘీ సంపత్ మండల నాయకులుతదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ స్పీచ్ అవార్డు అందుకున్న ఏఎన్ఎం శిరీష

జగిత్యాల టౌన్,జూలై11,ప్రజాజ్యోతి:
జగిత్యాల పట్టణ మోతెవాడ హెల్త్ సెంటర్ లో విధులు నిర్వహిస్తున్న ఏఎన్ఎం మాదేశి శిరీష కు ఉత్తమ స్పీచ్ అవార్డు అందుకున్నారు.అలాగే ఉత్తమ నర్సింగ్ ఆఫీసర్ గా ఆయిల్నేని సృజన అవార్డు, ఉత్తమ సూపర్ వైజర్ కుద్దుస్,ఉత్తమ ఏ ఎన్ ఎం సరిత, ఉత్తమ ఆశ కార్యకర్త జల తదితరులు అవార్డులు, ప్రశంషా పత్రాలను జిల్లా అధికారుల నుండి అందుకున్నారు ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా డాక్టర్లు, వైద్య సిబ్బంది మోతె వాడ అర్బన్ హెల్త్ సెంటర్ నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు.

# మృతుని కుటుంబానికి చేయూత

కొడిమ్యాల,జూలై 11,(ప్రజాజ్యోతి):
మండలం పోతారం గ్రామానికి చెందిన మడుగుల శేఖర్ ఇటీవల గుండె పోటుతో మరణించగా వారి కుటుంబాన్ని కోలకాని సత్యం పరామర్శించి 25 కిలోల బియ్యం,వెయ్యి రూపాయల నగదు అందించడం జరిగింది.సతీష్,గంగాధర్,అంజయ్య,సుధాకర్,రాజు,కరుణాకర్,రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ములుగు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ మెటీరియల్ పంపిణీ

ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):
ములుగు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్ రేపూరి రమణారెడ్డి సహకారంతో శుక్రవారం ములుగు బాయ్స్ హై స్కూల్,గర్ల్స్ హై స్కూల్ లో స్పోర్ట్స్ మెటీరియల్, ఇంగ్లీష్ గ్రామర్ బుక్స్, డిక్షనరీస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు క్రికెట్,వాలీబాల్,షటిల్స్ ఇంగ్లీష్ గ్రామర్ బుక్స్, డిక్షనరీస్ బాయ్స్ హైస్కూల్ కు అందజేయడం జరిగింది. రింగ్స్,స్కిప్పింగ్,చెస్ బోర్డ్ డిక్షనరీస్ గర్ల్స్ హై స్కూల్ కు ప్రధాన ఉపాధ్యాయుల చేతులమీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయా స్కూల్స్ హెడ్ మాస్టర్స్ క్యాతం రాజేందర్,ఝాన్సీ మాట్లాడుతూ..మా స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్లు,ఇంగ్లీష్ గ్రామర్ డిక్షనరీ లు విద్యార్థినీ విద్యార్థులకు అందించినందుకు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ దొంతిరెడ్డి శ్రీనివాస్,కార్యదర్శి లయన్



చంచు రమేష్,లయన్ సానికొమ్మ రవీందర్ రెడ్డి, బాయ్స్ హై స్కూల్,గర్ల్స్ హైస్కూల్ ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు,స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల సమస్యలు పరిష్కరించాలి

**ఎస్ఎఫ్ఐ.ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్**

ఎల్కతుర్తి జులై 11 ( ప్రజా జ్యోతి):
ఎస్ఎఫ్ఐ ఎల్కతుర్తి మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఎల్కతుర్తి లో ఉన్న ప్రభుత్వ పాఠశాలను సందర్శించడం జరిగింది ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ మాట్లాడుతూ..స్కూల్ బిల్డింగ్ లో నాలుగు రూములు కూలిపోయే పరిస్థితిలో ఉన్నాయి విద్యార్థులకు రూములు లేక ఇబ్బందులకు గురవుతున్నారు స్థానిక ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించి నూతన బిల్డింగ్ నిర్మించాలి అన్నారు అదేవిధంగావిద్యార్థులకు నాణ్యమైన భోజనం



అందించాలి అన్నారు విద్యార్థులు మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు హనుమకొండ జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాల సమస్యలు పరిష్కరించాలన్నారు. లేదంటే రాబోయే రోజుల్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు బొక్కల పాటి సాల్మన్ రాజ్. మండల కార్యదర్శి అజయ్

# ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా హసన్ పర్తి యుపిఎస్సి లో ర్యాలీ

హసన్ పర్తి, జూలై-11(ప్రజాజ్యోతి):
ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకొని హసన్పర్తి యుపిఎస్సి ఆధ్వర్యంలో గురువారం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భార్గవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశ జనాభా వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో వనరుల కొరత ఏర్పడే ప్రమాదం ఉందన్నారు. అందుకే ప్రతి కుటుంబం ఒకరు లేదా ఇద్దరు సంతానాలతోనే పరిమితం కావాలని, గర్భిణులు బిడ్డలకు మధ్య అంతరాన్ని పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పి.హెచ్.ఎన్ మేరీనా, హెచ్.వి. రూతమ్మ, ఫార్మసిస్ట్ ఎల్.టి. జనార్ధన్, హెల్త్ అసిస్టెంట్ సంతోష్, మోసిన్, యు.డి.సి. సురేష్, సురేఖ,



ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతో సామాజిక న్యాయం

**- 42 శాతం రిజర్వేషన్ అమలుకు తీర్మానంలో సంబురాలు**

**- ఇందిరా భవన్ నుండి తహసీల్ చౌరస్తా వరకు ర్యాలీ -టపాసులు పేల్చి, స్వీట్లు పంపిణీ**

జగిత్యాల టౌన్,జూలై 11, (ప్రజాజ్యోతి):
జగిత్యాల జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి తాటి పర్తి జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీ సీ నాయకులు సంబురాలు నిర్వహించారు.స్థానిక ఇందిరా భవన్ లో టపాసులు పేల్చి, నినాదాలు చేస్తూ, ఇందిరా భవన్ నుండి స్థానిక తహసీల్ చౌరస్తా వరకు కాంగ్రెస్ జెండాలు పట్టుకొని, నినాదాలు చేస్తూ ర్యాలీగా తరలివెళ్ళి సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ సామాజిక న్యాయం తోనే అభివృద్ధి సాధ్యమని బలహీన వర్గాల హక్కుల సాధన కోసం బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని,ఎన్నికల ప్రణాళిక లో కామారెడ్డి డిక్లరేషన్ లో బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ తెర పైకి తీసుకు వచ్చామన్నారు.సీఎం రేవంత్ రెడ్డి కుల గణన చేపట్టి తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా నిలిపారు.బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని చేసేందుకు రాష్ట్ర శాసన సభలో తీర్మానం చేసి ఆమోదించడంతోపాటుశాసన మండలి లో ఆమోదం చేసి కేంద్రానికి పంపినారు.బలహీన వర్గాల ప్రజలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని సీ ఎం రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి నివేదించారనీ, బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు 9 వ షెడ్యూల్ లో చేర్చాల్సిన బాధ్యత కేంద్రం పై ఉండగా, చలనం లేదు.ఏ బిల్లు పై అయినా మూడు నెలల్లోపు నిర్ణయం చెప్పాలనీ సుప్రీమ్ కోర్టు తీర్పు చెప్పిన నేటికి కేంద్ర ప్రభుత్వం తన వైఖరి ప్రకటించలేదన్నారు. చట్టపరంగా బలహీన వర్గాల జనాభా పరంగా హక్కులు కల్పించేలా కృషి చేయాలి.బీసీ రిజర్వేషన్ పెంపు పై భారత సమాజం హర్షం వ్యక్తం చేస్తుంది.రాహుల్ గాంధీ ఆలోచన విధానం బలహీన వర్గాల ప్రజలకు హక్కులు కల్పించేలా ఎన్ని కుట్రలు చేసినా రిజర్వేషన్ అమలు ఆగేది లేదు అని స్పష్టం చేశారు.గతంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో 33 శాతం రిజర్వేషన్ అమలు కాగా, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం 22 శాతం కుదించబడింది.గత ప్రభుత్వం జగిత్యాల మండల పరిషత్ అధ్యక్ష పదవి బలహీన వర్గాలకు కేటాయించినా చట్టంలోని సాంకేతిక లోపాలు సవరించలేదు. సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, చట్టంలో మార్పులు చేసి, బలహీన పార్టీ హక్కులు కాపాడామని స్పష్టం చేశారు.

## జగిత్యాల పట్టణంలో పోలీసుల స్పెషల్ డ్రైవ్



**జగిత్యాల టౌన్, జులై11, ప్రజాజ్యోతి:** జగిత్యాల పట్టణంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచనల మేరకు డీఎస్పీ జగిత్యాల సూచనలతో శుక్రవారం రోజున పట్టణంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన టౌన్ సిఐ కరుణాకర్, ట్రాఫిక్ ఎస్సై మల్లేష్ పట్టణంలో నెంబర్ ప్లేట్ బండి పత్రాలు సరిగ్గా లేని 70 వాహనాలను గుర్తించి వాటిని సీజ్ చేసి వారికి చలాన్లు విధిస్తూ వాహనదారులకు నెంబర్ ప్లేట్ కచ్చితంగా అమర్చుకోవాలని కౌన్సిలింగ్ నిర్వహించారు ఇకపైన జగిత్యాలలో వాహందారులందరూ నెంబర్ ప్లేట్లు సరిగా ఉండే విధంగా చూసుకుంటూ ట్రాఫిక్ రూల్స్ ని క్రమం తప్పకుండా పాటించాలని తెలిపారు.

## జగిత్యాలఎస్ కె ఎన్ ఆర్ కళాశాల 60 సంవత్సరాలు పూర్తి

**జగిత్యాల అర్బన్,జులై11,ప్రజాజ్యోతి:** జగిత్యాల పట్టణంలోనిఎస్ కే ఎన్ ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ కళాశాల జగిత్యాలలో కళాశాల 60 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంలో ఎమ్మెల్సీ ఎల్ రమణ, జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ సందర్శించారు. 60 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా వారు మాట్లాడుతూ కళాశాల ఆవిర్భవించి 60 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పూర్వ విద్యార్థులు అందరూ త్వరలో సమావేశమై 60 వసంతాల ఉత్సవాలను కళాశాలలో ఘనంగా నిర్వహించాలని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, కళాశాల అభివృద్ధికి ఒక్కొక్కరు లక్ష రూపాయల చొప్పున విరాళాలను ప్రకటించారు. కళాశాల పూర్వ విద్యార్థులు కూడా 60 వసంతాల సందర్భంగా కళాశాల అభివృద్ధికి తమ వంతుగా విరాళాలు మరియు సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. త్వరలో నిర్వహించబోయే ఈ ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారిని పిలవాలని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. కళాశాలలో అడ్మిషన్లు పెంపొందించుటకై కావాల్సిన కార్యాచరణ తెలిపారు .కళాశాల ఆవరణలో హాస్టల్ వసతి, ఆడిటోరియం భవన నిర్మాణం, నూతన పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సులు, అధ్యాపక పోస్టుల భర్తీ కొరకై త్వరలో ప్రభుత్వానికి నివేదిక సమర్పించి అన్ని వసతులు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఏ. అశోక్ మాట్లాడుతూ కళాశాలలో ఉన్న వసతులు, కోర్సులు, అడ్మిషన్ల కొరకై తీసుకుంటున్న చర్యలను వారికి నివేదిక సమర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల పూర్వ విద్యార్థులు, అధ్యాపకులు శ్రీనివాస్, రాజు, సాయి మధుకర్, గోవర్ధన్, సురేందర్, శ్రీనివాస్, విద్యార్థులు, ఎన్సిసి క్యాడేట్స్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.



## నేడు జగిత్యాల పట్టణంలో విద్యుత్ సరఫరా నిలిపివేత

**జగిత్యాల టౌన్, జులై11,ప్రజాజ్యోతి:** జగిత్యాల పట్టణంలోని కొన్ని వార్డుల్లో 2025 జులై 12. రెండవ శనివారం ఉదయం 09:00 గంటల నుండి ఉదయం 11:00 గంటల వరకు జగిత్యాల 33/11 కె వి టౌన్ సబ్స్టేషన్ మెయింటనెన్స్ దృష్ట్యా జగిత్యాల పట్టణం లో గల జగిత్యాల టౌన్1 సెక్షన్ పరధిలో రాంబజార్,పురాణిపేట, ఎల్ జి రామ్ లాడ్జ్ ఏరియా,అంగడి బజార్, యావర్ రోడ్డు, మార్కెట్ బ్యాక్ సైడ్ ఏరియా, కృష్ణనగర్, ఆరవిందనగర్, మార్కండేయ టెంపుల్ ఏరియా, టాక సంధి , సాయిరాం నగర్, కరీంనగర్ రోడ్డు, గోవింద్ పల్లి, గణేష్ టెంపుల్ ఏరియా, బైపాస్ రోడ్డు, శ్రీరాం నగర్, వెంకటాద్రినగర్ ఏరియా లలో విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునుఅని జగిత్యాల విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజినీర్ ఎ రాజారెడ్డి తెలిపారు కావున వినియోగదారులు సహకరించగలరు అని కోరారు.

# కమలాపూర్ కాంగ్రెస్‌లో

# గందరగోళం..!

**- ప్రణవ్ పై పగబట్టిన సొంత పార్టీ కార్యకర్తలు..? - కొత్త,పాత కార్యకర్తల మధ్య కోల్డ్ వార్..!**

**- కొత్త కార్యకర్తలను సహించని పాత నేతలు..! - ప్రణవ్ కు తలనొప్పిగా మారిన కమలాపూర్ రాజకీయం..!**

**- సమన్వయం చేసేందుకు ప్రణవ్ వ్యూహం ఫలించేనా..? - ప్రణవ్ పై ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ వ్యూహం ఫలించేనా..?**

**- బల్మూరి టచ్ లోకి హుజురాబాద్ కార్యకర్తలు..! - కొంతమంది నేతల వ్యవహారంపై అసహనం వ్యక్తం**

**- కమలాపూర్ లో నేతలంటే బెంబేలెత్తుతున్న అధికారులు. - ఓ అధికారిని బదిలీ చేస్తావా.. లేదా అంటూ ఓ నేత ఒత్తిడి..?**

**- లేదంటే.. పార్టీ నుండి వెళ్లిపోతామని హెచ్చరిక..? - ఇందిరమ్మ ఇండ్లు నేను చెప్పిన వారికే ఇవ్వాలంటూ.. ఒత్తిడి**

**- ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసేది వారే..! వద్దనేది వారే..? - ప్రణవ్ నా క్లాస్ మెంట్ అంటూ మరో నేత హల్చల్..!**

**- ఇలాగైతే స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ కి ఎదురుదెబ్బ కాయం - ప్రణవ్ పంజా విసరకుంటే పార్టీకి భారీ నష్టం**







**హన్మకొండ/కమలాపూర్ జూలై 11 ప్రజా జ్యోతి న్యూస్** తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో ఒక నియోజకవర్గము అంటే ఎప్పుడు అగ్నిగోళంలో మండుతూనే ఉంటుంది. ఇక్కడి ప్రజలకు చైతన్యం ఎక్కువ.. రాజకీయం పట్ల అవగాహన ఎక్కువ..ఆ నియోజకవర్గమే హుజురాబాద్ నియోజకవర్గం అయితే ఈ నియోజకవర్గంపై కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం అధికారంలో ఉన్నప్పటికీ 40 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేయాలని యోచిస్తుంది కానీ దానికి వ్యతిరేకంగా ఇక్కడి ప్రజలు తీర్పునిస్తారు. 40 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ఇక్కడ గెలవకపోవడం,రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం అనివార్యమైంది. 2023 సార్వత్రిక ఎన్నికల్లో ప్రస్తుత ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ కాంగ్రెస్ పార్టీ నుండి బరిలో నిలుస్తారని మొదట ప్రజలు అనుకున్న చివరి నిమిషంలో సింగపూర్ రాజేశ్వరరావు మనుమడు ఒడితల ప్రణవ్ బాబును కాంగ్రెస్ అధిష్టానం బరిలోకి దింపింది. అప్పటినుండి ఒడితల ప్రణవ్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ల మధ్య కోల్డ్ వార్ ఉందని కార్యకర్తలే బహిర్గతంగా చర్చించుకున్నారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా బల్మూరికి అవకాశం రాకుండా ప్రణవ్ చేశారని, ఇప్పుడు బల్మూరి వ్యూహంతో హుజురాబాద్ లో కాంగ్రెస్ స్థానిక ఎన్నికల్లో ఓటమిపాలైతే ప్రణవ్ పై బాధ్యత మోపి మళ్లీ బల్మూరి హుజురాబాద్ కి ఇంచార్జ్ అవుతారని మరో వర్గం చర్చించుకుంటుంది. ఇదే సాకుగా వీరిద్దరే కొత్త,పాత అయ్యారని కొత్తవారికి పార్టీ ఇంచార్జ్ బాధ్యతలు ఎలా ఇస్తారని పలువురు అధిష్టానానికి ఫిర్యాదులు చేస్తున్నారట. ఇదే పరిస్థితిని ఆసరాగా చేసుకుని ఓ నేత 30 సంవత్సరాలుగా పార్టీలో పని చేస్తే నా పదవిని తీసేసారని ఆగ్రహంతో బల్మూరిని కలిసి గోడు వెల్లబోసుకున్నారట.ఓ అధికారిని బదిలీ చేయాలని ఎన్నిసార్లు ఒత్తిడి చేసిన పని చేయడం లేదని బదిలీ చేయకుంటే పార్టీ నుండి వెళ్లిపోతామని బహిర్గతంగానే అనేత వర్గీయులు తెలపడం చర్చనీయాంశంగా మారింది. కొత్తగా పార్టీలోకి వచ్చిన వారికి ఎలాంటి పదవులు ఇవ్వకూడదని ఇస్తే మేము పార్టీలో ఉండబోమని హుకుం జారీ చేస్తున్నారట,ఇదిలా ఉంటే ఓ జూనియర్ నాయకుడు ప్రణవ్ నా క్లాస్ మెంట్ నేను ఎంత చెబితే అంత అంటూ గ్రామంలోని కార్యదర్శి, రెవెన్యూ అధికారులను, వైద్య సిబ్బందిని ఇబ్బందులకు గురి చేస్తూ ఆ గ్రామంలో హల్చల్ చేస్తున్నారట.మండలంలో కాంగ్రెస్ అధ్యక్ష పదవి తనకే వస్తుందని నేనేం చెబితే అది చేయాలని లేదంటే ఇక్కడ ఉద్యోగం చేయలేరని అధికారులను ఒత్తిడి చేస్తున్నారట దీంతో ఇక్కడ పని చేయాలో లేక లీవ్ పెట్టుకుని వెళ్ళాలో తెలియక అధికారులు తల పట్టుకుంటున్నారట. మరో గ్రామంలో ప్రభుత్వం ఇండ్ల పట్టాలను అందించగా ఆ స్థలంలో ఇందిరమ్మ ఇళ్ళను నిర్మించుకుందామంటే మంజూరు చేయించింది కాంగ్రెస్ పార్టీ నేతలే.. ఇప్పుడు రద్దు చేయమని ఆనేతలే ఒత్తిళ్లకు గురి చేస్తున్నారట. దీంతో అక్కడి కార్యదర్శి పనిచేయాలో లేదో అర్థం కాక ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారట. మరో గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయిస్తానని డబ్బులు తీసుకుని ఇప్పుడు రాకపోవడంతో డబ్బులు తిరిగి ఇవ్వమంటే అధికారులకు ఇచ్చామని కాలయాపన చేస్తున్నారట. తన డబ్బులను ఎలాగైనా ఇప్పించాలని ఇంటి చుట్టూ తిరిగిన మరో నేత ముఖం చాటిస్తున్నారట. బహిర్గతంగానే ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ హుజురాబాద్ నియోజకవర్గం లో మళ్లీ ఎమ్మెల్యే అభ్యర్థిగా వస్తారని కొందరు చర్చలు జరుపుతున్నారు. ఈ వారంలోనే బలుమూరి వెంకట్ ని కమలాపూర్ నేతలు పెద్ద సంఖ్యలో కలవడం చర్చనీయాంశమైంది. వర్గ విభేదాలు గ్రూపులు కట్టి ఒకరినొకరు తిట్టుకోవడం విమర్శించుకోవడం వల్ల పార్టీ ప్రతిష్ట దిగజారుతుంది. వీళ్లను విమర్శించాల్సిన ప్రతిపక్షాలు వర్గ విభేదాలతో వీరే నిత్యం గొడవలు పెట్టుకుంటున్నారని మధ్యలో మనం ఎందుకని మౌనంగా ఉండిపోతున్నారట. అసంతృప్తితో రగిలిపోవడానికి రెండు రోజుల క్రితం వాట్సాప్ గ్రూప్ లో ఏకంగా ప్రణవ్ పై వ్యతిరేకంగా పోస్టులు పెట్టిన ఘటనలు ఉన్నాయి. కొద్దిరోజుల్లో రానున్న సార్వత్రిక సంస్థ గత ఎన్నికల నాటికి వర్గ పోరు, పాత కొత్త కార్యకర్తలు లాంటి సమన్వయ లోపాలు బయటకి వస్తే కమలాపూర్ రాజకీయాల్లో మరోసారి ప్రతిపక్ష పాత్ర అధికార పాత్రగా మారబోతుందని జోస్యం చెప్పొచ్చు. అసంతృప్తి రాగాల ఆట కట్టించి క్రమశిక్షణ ఉల్లంఘించిన ఏ కార్యకర్తనైన ఉపేక్షించకుండా ప్రణవ్ చర్యలు చేపడితే.. కొత్త పాత కు సమన్వయం చేసి, పదవులను పంచి ప్రజల్లోకి పంపిస్తే పార్టీ గెలుపు సాధ్యమని పలువురు విశ్లేషిస్తున్నారు. బల్మూరి వెంకట్ పార్టీకి విధేయుడని అధిష్టానం ఆలోచన తూచాతప్పదని ఒకప్పుడు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయడంతో పలువురితో సాన్నిహిత్యం ఉందని ఆ స్నేహంతోనే తనను కలిసేందుకు వెళుతున్నారని మరికొందరు విశ్లేషిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండడం అభివృద్ధి కావాలంటే ప్రస్తుతం గ్రామాల్లో పార్టీ అభ్యర్థులు గెలుపు దిశగా కార్యకర్తలు అడుగు వేసేలా ప్రణవ్ వ్యూహం రచించాలని పలువురు రాజకీయ విశ్లేషకులు విశ్లేషిస్తున్నారు.